

శివ్వంపేట : చిన్నగొట్టిముక్కలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ కల్లూరి హరికృష్ణ



నర్సాపూర్ మున్సిపల్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు

# 'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ

'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని 21, 22, 23, 24వ వార్డుల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. రామాయంపేట పట్టణంలోని పదో వార్డులో నిర్వహించిన ప్రజాపాలనలో పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ పాల్గొన్నారు. శివ్వంపేట మండలంలోని చిన్నగొట్టిముక్కలలో సర్పంచ్ బాలమణి నరేందర్, ఎంపీడీవో భారతితో కలసి ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తదితరులు దరఖాస్తులు స్వీకరించారు.

–మెదక్‌జిల్లా నెట్‌వర్క్, జనవరి 4



కొల్చారంలోని ఎనగండ్లలో దరఖాస్తు లు స్వీకరిస్తున్న సర్పంచ్ వీరారెడ్డి , ఎంపీడీవో గణేశ్ రెడ్డి



మెదక్ మున్సిపాలిటీ 21వ వార్డులో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్



రామాయంపేట : పదో వార్డు లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

# శుభాకాంక్షలు



మాజీ మంత్రి హరీశ్ రావును దక్షిణమధ్య రైల్వేబోర్డు మెంబర్ కాశీనాథ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

-అల్లాదుర్గం, జనవరి 4

# క్యాలెండర్ ఆవిష్కరణ



ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో రాధాకిషన్

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 4 : ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజగోపాల్ గౌడ్, పోచయ్యతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు రాజు, కిష్టయ్య, భూపతి గౌడ్, లక్ష్మీప్రసన్న, అశో క్, అరుణ్ కుమార్, రాఘవ రావు, దిలీప్ కుమార్, దుర్గారాములు, వేణుగోపాల్, శ్రీనివాస్, శ్రీకాంత్, నర్సా గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# అవిశ్వాసం పెట్టకముందే రాజీనామా..



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

నర్సాపూర్, జనవరి 4 : అవిశ్వాసం పెట్టకముందే నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవికి మురళీయాదవ్ ముందస్తు రాజనామా చేయడం నర్సాపూర్‌లో సంచలనం సృష్టిస్తుంది.చైర్మన్ పదవిలో కొనసాగడానికి తగినంత కౌన్సిలర్ల కోరం లేకపోవడంతోనే పరువు కాపాడుకోవడానికి ముందస్తు రాజీనామాకు సిద్ధపడ్డాడని కౌన్సిలర్లు అభిప్రాయపడ్డారు. బీజేపీ కి చెందిన మురళీయాదవ్ నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా రాజీనామా చేశారు. అదనపు కలెక్టర్ రమేశ్‌కు గురువారం రాజీనామా పత్రాన్ని అం దజేశారు. బీఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్‌కు కొన్ని రోజుల కింద వినతిపత్రం అందజేసిన విషయం విదితమే. అయితే నర్సాపూర్ మున్సిపల్‌లో 15 మంది కౌన్సిలర్లు ఉండగా , 9 మంది బీఆర్‌ఎస్ తరుపున మురళీయాదవ్‌కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రతులను అదనపు కలెక్టర్‌కు అందజేశారు. కౌన్సిలర్లు బుచ్చేశ్ యాదవ్, యాదగిరి, సురేశ్, లతారమేశ్ యాదవ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



ప్రోత్సాహక బహుమతులతో విద్యార్థులు

రామాయంపేట, జనవరి 4: రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు డిసెంబర్ నెలలో వందశాతం పాఠశాలకు హాజరయ్యారు. దీంతో పాఠశాల యాజమాన్యం గురువారం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసింది. హెచ్‌ఎం శ్యాంసుందరాచార్యులు మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో కూడా విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. సీనియర్ పాత్రికేయుడు సంపత్ కుమార్ టీచర్లు వరప్రసాద్, వెంకటేశం, ప్రసాద్, సుధారాణి, రమ్య, స్వామి, సదాప్, అనూష, నందిని, శ్రీజ, రజిత తదితరులు ఉన్నారు.

# రైస్‌మిల్ వ్యాపారిపై ఆర్‌ఆర్‌యాక్ట్ అమలు

నర్సాపూర్, జనవరి 4 : నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రముఖ రైస్‌మిల్లర్‌కు చెందిన ఆస్తులను రెవెన్యూ అధికారులు గురువారం ఆర్‌ఆర్ యాక్ట్ అమలు చేసి సీజ్ చేశారు. 2021–22 సంవత్సరానికి సంబంధించి తీసుకున్న ధాన్యాన్ని బియ్యం సివిల్ సప్లై శాఖకు సరఫరా చేయాల్సి ఉన్నది. మిల్లింగ్ చేస్తున్న సదరు రైస్‌మిల్లర్ రూ.47 కోట్ల బకాయిన పడ్డాడు. దీంతో తహసీల్దార్ కమలాద్రి ఆధ్వర్యంలో రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద రెండు కార్లు, రెండు ఏసీలు, ఒక టీవీని సీజ్ చేశారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ/కొల్చారం,జనవరి 4 : గురుకులాల్లో 2024 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 6వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికలు గురుకుల ప్రిన్సిపాల్ వరలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పించాలని పేర్కొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో

రామాయంపేట, జనవరి 4 : నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. గురువారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట, సుతారిపల్లి, శివ్వాయపల్లి, ఆర్.వెంకటాపూర్, దామరచెర్వు తదితర గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ నర్సరీల్లో ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వైభవంగా స్వామివారి పల్లకీ సేవ





ఉత్సవవిగ్రహాలను ఊరేగిస్తున్న దేవాలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, భక్తులు

రామాయంపేట, జనవరి 4 : రామాయంపేట పట్టణంలోని గోదాసమేత వేంకటేశ్వర స్వామి, పద్మావతి ఉత్సవవిగ్రహాలకు ఆలయ కమిటీ పల్లకీ సేవ నిర్వహించారు. గురువారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. అనంతరం వేద బ్రాహ్మణులు వేద మంత్రాలతో అభిషేకాలు, నైవేద్యాలు, మంగళహారతులను సమర్పించారు. దేవాలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

చిన్నశంకరంపేట, జనవరి 4 : పాఠశాలలను అభివృద్ధి పరిచి మౌలిక సదుపాయాలను కల్పించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేశ్‌చారి, వేణుగోపాలాచార్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చిన్నశంకరంపేటలో భోజన విరామ సమయంలో 2024 సంవత్సరపు టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, ఫణీంద్రచారి, సుధాకర్, జగన్, అన్నపూర్ణ రాథోడ్ చంద్రం రియాజ్, శ్రీనివాస్, శ్రీకాంత్, యాదగిరి, మహేందర్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను గుర్తించాలి



సిబ్బందికి సూచనలిస్తున్న వైద్యురాలు హరిప్రియ

రామాయంపేట, జనవరి 4 : సీజనల్ వ్యాధులు రాకుండా సిబ్బంది పటిష్ట చర్యలు చేపట్టాలని డి.ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హరిప్రియ అన్నారు. గురువారం డి.ధర్మారం పీహెచ్‌సీలో ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లకు పలు సూచనలు సలహాలిచ్చారు. సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో పటిష్ట చర్యలు తీసుకో వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చూసుకునే బాధ్యత ఏఎన్‌ఎంలదేనన్నారు. వైద్యురాలు వెంట పీహెచ్‌ఎన్‌ఎం సత్తమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహిరంగ ప్రకటన / డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్ ధర్మోజు రామచంద్ర మూర్తి తండ్రి నారాయణ, వయస్సు 63 సంవత్సరాలు, నివాసం: 2-9, దానంపల్లి గ్రామం, చెరియాల్ మండలం జిల్లా సిద్దిపేట వారు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా చేర్యాలలోని గాంధీ విగ్రహం దగ్గర గల షట్టర్ 89.2 చదరపు గజాలు ఒరిజినల్ సేల్ డీడ్ నం. 3637/1999 ఆఫ్ SRO చేర్యాల, సిద్దిపేట ద్వారా కొనుగోలు చేయనైనది ఇట్టి డాక్యుమెంట్ దానంపల్లి నుండి చేర్యాల ప్రయాణిస్తుండగా పోగొట్టుకున్నారు. అందువలన ఈ పత్రికా ప్రకటన ఇవ్వడమైనది. ఎవరికయినా దొరికినచో క్రింద అడ్రస్సును సంప్రదించగలరు.

సం/– తాటికొండ ప్రణీత్
న్యాయవాది
చేర్యాల, సిద్దిపేట
సెల్: 9618845878

बैंक ऑफ महाराष्ट्र
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
भारत सरकार का उद्यम
एक परिवार एक बैंक

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
Z.O, ఇం.నెం. 4-3-448 నుండి 460 & 465 నుండి 468, 1వ అంతస్తు, వినూత్న పిట్టీస్ మెజెస్టీ, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్.

ఇ–వేలం ప్రకటన రద్దు

రుణగ్రహీత: M/s. SVSVS ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు 17.01.2024న ఇ–వేలం నిర్వహించుటకు 15.12.2023న ఈ వార్తా పత్రికలో ప్రచురించిన ఆస్తి ఇ–వేలం పరిపాలనా కారణాల వల్ల రద్దు చేయబడినది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 04.01.2024

సం/– అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్,
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర